COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**శ్రీయుత నారా చంద్రబాబు నాయుడు గారికి,** **తేదీ : 22.09.2015**

గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము,
హైదరాబాదు.

ప్రచురణార్థం: ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. – **ఆర్.లక్ష్మయ్య,** ఆఫీస్ కార్యదర్శి

**విషయము : పేదలు నివాసముంటున్న స్థలాల రెగ్యులరైజేషన్ – పట్టాలు ఇవ్వాలని, జీ.వో.నెం.269, ది.12.08.2015 ను సవరించాలని కోరుతూ...**

--- 0 ---

**అయ్యా,**

రాష్ట్రంలో లక్షలాది మంది అనేక సంవత్సరాలుగా ప్రభుత్వ స్థలాలలో తాత్కాలిక గృహాలు నిర్మించుకుని నివాసముంటున్నారు. అవి ప్రభుత్వ స్థలాలని, పట్టాలు లేవని, పదేపదే అధికారులు వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఆ స్థలాలలో నివసించే వారికి పట్టాలు ఇస్తామని ఎన్నికల్లో మీరు వాగ్దానం చేశారు. ప్రజలు ఎన్నో ఆశలతో ఎదురు చూస్తూ వచ్చారు. ప్రాంతం, స్థలం విలువలతో నిమిత్తం లేకుండా పేదలు నివాసముంటున్న (స్థలాలపై 150 చదరపు గజాల వరకు) వారికి అన్ని హక్కులతో కూడిన పట్టాలు వస్తాయని ఆశించారు. కానీ జీ.వో.నెం.296 పేదల ఆశలు నెరవేర్చేందుకు అనుగుణంగా లేదు. విలువైన భూముల్లో ఉన్న వారికి రెగ్యులరైజేషన్ చేయరాదని ఆ జీ.వో.లో పేర్కొన్నారు. అలాగే ఆదాయ పరిమితి రూ॥లు 75 వేల వరకు ఉన్న వారికి మాత్రమేనని షరతు పెట్టారు. దీనివల్ల చాలా మంది పేదలు అర్హులు కాకుండా పోతారు. కనుక జి.వో.నెం.296లో మార్పులు చేయాలి. అందుకై క్రింది అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

**డిమాండ్లు :**

**(1)** అభ్యంతరకర ఆక్రమణల పేరుతో క్రమబద్ధీకరణను నిరాకరించే విధంగా జీవోలో ఉన్న 13వ నిబంధనను పూర్తిగా మార్చాలి. (కరకట్టలు, చెరువులు, ఇతర ప్రభుత్వ పోరంబోకు స్థలాల్లో ఉన్న ఇళ్ళు అన్నింటికి సంబంధించి నిర్దిష్ట ప్రతిపాదనలు లేవు). క్రమబద్ధీకరించాలి. విలువైన భూములు అనే పేరుతో

క్రమబద్ధీకరణను నిరాకరించే అంశాన్ని జీవోనుండి తొలగించాలి.

**(2)** జీవోలో 100చదరపు గజాల వరకు మాత్రమే క్రమబద్ధీకరణకు అవకాశం ఉన్నది. 150 చదరపు గజాలు ఉన్న పేదల ఇళ్ళన్నింటిని ఉచితంగా క్రమబద్ధీకరించాలి.

**(3)** ఉచిత క్రమబద్ధీకరణకు అర్హులైన పేదలను గుర్తించడానికి ఉన్న ఆదాయపరిమితిని సంవత్సరానికి 75,000 నుండి 3,00,000 రూపాయిల వరకు పెంచాలి.

**(4)** క్రమబద్ధీకరణ పట్టణ ప్రాంతాలలోనే కాకుండా మండల కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాలలో కూడా చేయాలి.

**(5)** ప్రభుత్వం పేదలకు ఇప్పటికే కేటాయించిన ఇళ్ళస్థలాలు, పక్కా ఇళ్ళకు పూర్తి హక్కులతో కూడిన పట్టాలు ఇవ్వాలి.

**(6)** గతంలో ఇచ్చిన బిఫారమ్, ఇతర తాత్కాలిక పట్టాలు ఉన్న పేదలకు బదలాయింపు హక్కులు ఉండే విధంగారిజిస్ట్రేషన్‌తో కూడిన పట్టాలివ్వాలి.

**(7)** జీవోలో 2014 జనవరి 1వ తేదీని కటాఫ్ తేదీగా పెట్టారు .2015 జనవరి 1వ తేదీ నాటికి నిర్మించుకున్న ఇళ్ళు అన్నింటికీ క్రమబద్ధీకరణ చేసే విధంగా జీవోలో మార్పులు చేయాలి.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**

రాష్ట్ర కార్యదర్శి